# మద్రాస్ స్టాండర్డ్ పత్రికను కొనుగోలు చేసి న్యూ ఇండియా అని పేరు మార్చినది ?

**1. మధురలో లభించిన తలలేని కనిష్కుని విగ్రహం ఏ శిల్పాకళా శైలికి సంబంధించింది?**
ఎ. మధురశైలి బి. దక్కన్‌శైలి
సి. వేసరశైలి డి. అమరావతి శైలి

**2. అశోకుడి ధమ్మ సిద్ధాంతం ఒక ప్రత్యేకమైన విశ్వ మతంగా వర్ణించింది ఎవరు?**
ఎ. ఆర్.జి. భండార్కర్ బి. ఆర్.ఎస్. త్రిపాఠి
సి. కె.ఎ. నీలకంఠ డి. కె.ఎం. ఫణిక్కర్

**3. హిందుమతంలో దానాలు చేయడం ఒక పుణ్యకార్యంగా భావించడానికి కారణం "పుణ్యం బదిలీ చేయవచ్చు" అను భావన. అయితే ఈ భావన ఏ మతం నుండి వచ్చింది.**
ఎ. జైన మతం బి. అజీవక మతం
సి. బౌద్ధమతం డి. భాగవత మతం

**4. ఏ శైలిలో భారత దేశంలో తొలిసారిగా తెల్లని పాల రాయిని ఉపయోగించి శిల్పాలు చెక్కడం జరిగింది?**
ఎ. గాంధార శైలి బి. వేసర శైలి
సి. నగర శైలి డి. అమరావతి శైలి

**5. అస్పృశ్యుల దయనీయ పరిస్థితులను వివరించు 'కుహుతి' అను గ్రంధాన్ని రచించింది ఎవరు?**
ఎ. ఫాహియాన్ బి. ఇత్సింగ్
సి. హ్యుయాన్‌త్సాంగ్ డి. మెగస్తనీస్

**6. ముక్ నాయక్ పత్రికను అంబేద్కర్ ఎప్పుడు ప్రారంభించారు?**
ఎ. జనవరి 10, 1920
బి. జనవరి 31, 1920
సి. ఫిబ్రవరి 3, 1919
డి. జనవరి 31, 1919

## పోటీ పరీక్షల ప్రత్యేకం
## కరెంట్ అఫైర్స్

**7. 'అంటరాని తనం నిర్మూలన నా జన్మహక్కు' అనే నినాదాన్ని ఇచ్చింది ఎవరు?**
ఎ. గాంధీ బి. అంబేద్కర్
సి. జ్యోతిబాపులే డి. అనిబిసెంట్

**8. గుప్తుల కాలంలో రాష్ట్రాధిపతులను 'ఉపారిక' అని పిలిచారు. అయితే పరిపాలనలో ఉపారికకు సహాయ పడినవారు ఎవరు?**
ఎ. కరణీకులు బి. వినయ స్థితి స్థాపకులు
సి. విషయపతులు డి. పైవారందరూ

**9. ఈ కింది వాటిలో సరైనది ఏది?**
ఎ. శార్తావాహ వ్యాపారానికి సంబంధించిన వారు
బి. ప్రథమ కులిక చేతి వృత్తులకు సంబంధించిన వారు
సి. ప్రథమ కాయథ కాయస్థ, రాతగాళ్ళకు సంబంధించినవారు
డి. పైవన్నీ సరైనవే

**10. చోళుల గ్రామాలను గ్రీస్‌లోని స్పార్టా ఏథెన్స్ వంటి పౌర రాజ్యాలతో పోల్చినది ఎవరు?**
ఎ. ఆచార్య నీలకంఠ శాస్త్రీ బి. వి.ఎ. స్మిత్
సి. ఆర్.సి.దత్ డి. కె.ఎం. ఫణిక్కర్

**11. ఢిల్లీ సుల్తానుల కాలంలో అతి తక్కువగా శిస్తువసూలు చేసిన చక్రవర్తి ఎవరు?**
ఎ. మహ్మద్ బిన్ తుగ్లక్ బి. అల్లావుద్దీన్ ఖిల్జీ
సి. ఫిరోజ్‌షా డి. బాల్బన్

**12. ఈ కింది వాటిలో సరైనది ఏది?**
ఎ. ఇస్లామిక్‌శైలి ఆర్క్యూట్ పద్ధతికి చెందినది
బి. ఆర్క్యూట్ పద్ధతి భారత దేశపు ట్రిబియేట్ శైలికి భిన్నమైనది
సి. భవనాలను అలంకరించడానికి అరబిక్ లిపిలో ఖురాన్ సూక్తులను లిఖించడం అరబెస్కో
డి. పైవన్నీ సరైనవే

**13. 'సభాఖేహింద్' అను కొత్త లిపిని కనుగొన్నది ఎవరు?**
ఎ. అమీర్ ఖుస్రో బి. బదౌనీ
సి. కబీర్ డి. గురునానక్

**14. విజయ నగర రాజులు 11 లక్షల సైన్యాన్ని కలిగి ఉన్నట్టు పేర్కొన్న విదేశీ యాత్రికుడు ఎవరు?**
ఎ. న్యూనిజ్ బి. అబ్దుల్ రజాక్
సి. డామింగోపేస్ డి. బార్బోసా

**15. ఈ కింది వారిలో 'తంజావూరు శ్రీకృష్ణ దేవరాయలు' గా బిరుదు పొంది తెలుగు సాహిత్యాన్ని గొప్పగా పోషించినది ఎవరు?**
ఎ. రఘునాద నాయకుడు
బి. మహదండ నాయకుడు
సి. చోళ ఆదిత్యుడు
డి. పురుషోత్తముడు

**16. విజయనగర రాజుల అధికార భాష ఏది?**
ఎ. కన్నడం బి. తెలుగు
సి. సంస్కృతం డి. మలయాళం

**17. 'అక్బర్ షాహి శృంగార దర్పణ్' గ్రంధ రచయిత ఎవరు?**
ఎ. భీమ్‌సేన్ జోషి బి. గుల్‌బదన్ బేగం
సి. అబుల్ ఫజల్ డి. అబుల్ ఫైజి

**18. మజ్మువుల్ బహ్రెయిన్ అను పర్షియన్ గ్రంధాన్ని రచించింది ఎవరు?**
ఎ. అబ్దుల్ హమిద్ లహరి బి. మస్తయిద్ ఖాన్
సి. ఖాఫీ ఖాన్ డి. దారాషుకో

**19. ఈ కింది వారిలో 'తూర్పు దేశాల రాఫెల్' గా కీర్తించ బడిన చిత్రకారుడు ఎవరు?**
ఎ. ఉస్తాద్ మన్సూర్ బి. మహ్మద్ మురాజ్
సి. బిషల్ దాస్ డి. ఫరూక్ బేగ్

**20. 'లాల్ ఖాన్' అను సంగీతకారుడు ఎవరి ఆస్థానంలో పోషించబడెను?**
ఎ. జహంగీర్ బి. షాజహాన్
సి. అక్బర్ డి. హుమాయున్

**21. 'బ్రిటీష్ వారి విజయాలకు కారణం వారి నౌక శక్తి' అని వ్యాఖ్యానించింది ఎవరు?**
ఎ. టిప్పు సుల్తాన్ బి. శ్రీకృష్ణ దేవరాయలు
సి. హైదరాలీ డి. రెండో బహదూర్ షా

**22. ఈ కింది వాటిలో సరైనది ఏది?**
ఎ. రింగ్ ఫెన్సింగ్ పద్ధతి వారన్ హేస్టింగ్
బి. సైన్య సహకార పద్ధతి వెల్లస్లీ
సి. రాజ్య సంక్రమణ సిద్ధాంతం డల్హౌసి
డి. పైవన్నీ సరైనవే

**23. దేశ విభజనకు ముందు జరిగిన రాజ్యాంగ సభ ఎన్నికల్లో అంబేద్కర్ ఏ రాష్ట్రం నుండి ఎన్నికయ్యారు?**
ఎ. బెంగాల్ బి. మహరాష్ట్ర
సి. మద్రాస్ డి. కేరళ

**24. 'సిటి ఆఫ్ నవాబ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?**
ఎ. ఇండోర్ బి. లక్నో
సి. జైపూర్ డి. బికనీర్

**25. లండన్‌లో ఉన్న బోర్డ్ ఆఫ్ కంట్రోల్, కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థలను రద్దు చేసి వాటి స్థానంలో భారత రాజ్య వ్యవహారాల కార్యదర్శి అను పదవిని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది?**
ఎ. 1856 బి. 1774 సి. 1858 డి. 1919

**26. అశోకుడి సారానాథ్ స్థూపంలో మొత్తం ఎన్ని జంతు వులు ఉన్నాయి?**
ఎ. 8 బి. 4 సి. 6 డి. 2

**27. ప్రపంచ సామాజిక దినోత్సవం ఏ రోజున జరుపు కుంటారు?**
ఎ. ఫిబ్రవరి 10 బి. ఫిబ్రవరి 20
సి. మార్చి 10 డి. మే 12

**28. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కి మూడు సార్లు అధ్యక్షత వహించిన తొలి వ్యక్తి ఎవరు?**
ఎ. దాదాబాయి నౌరోజి బి. విలియం వెడ్డర్ బర్న్
సి. బద్రుద్దీన్ త్యాబ్జీ డి. జవహర్‌లాల్ నెహ్రు

**29. ఈ కింది వారిలో 'ఎ నేషన్ ఇన్ ద మేకింగ్' గ్రంథకర్త ఎవరు?**
ఎ. శివం దూబే బి. సురేంద్రనాద్ బెనర్జీ
సి. ఎస్.పి. సిన్హా డి. తిలక్

**30. లాలలజపతి రాయ్ ఏ సంవత్సరంలో మరణించాడు?**
ఎ. 1928 బి. 1930
సి. 1926 డి. 1931

**31. బిపిన్ చంద్రపాల్ నిర్వహించిన పత్రికకు సంబంధించి సరైనది ఏది?**
ఎ. పబ్లిక్ ఒపినియన్ బి. ది బెంగాలీ
సి. పరిధర్మక్ డి. పైవన్నీ



షేక్ సయ్యద్ మియా
ఉస్మానియా విశ్వవిద్యాలయం
ఫోన్: 9652748580



**32. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ని 'వృద్ధుల సంస్థ' అని విమర్శించినది ఎవరు?**
ఎ. అరవింద ఘోష్ బి. తిలక్
సి. కేశవసేన్ డి. రవీంద్రనాథ్ ఠాగూర్

**33. వందేమాతర ఉద్యమ కాలంలో ఆంధ్ర దేశంలో జరిగిన ముఖ్య సంఘటన ఏది?**
ఎ. రాజమండ్రి కళాశాల సంఘటన
బి. కాకినాడ కొట్లాట
సి. కోటప్ప కొండ సంఘటన డి. పైవన్నీ

**34. మద్రాస్ స్టాండర్డ్ అను పత్రికను కొనుగోలు చేసి 'న్యూ ఇండియా' అని పేరు మార్చినది ఎవరు?**
ఎ. బాల గంగాధర్ తిలక్ బి. అనిబీసెంట్
సి. సరోజిని నాయుడు డి. రామస్వామి అయ్యర్

**35. వైస్రాయ్ కౌన్సిల్‌లో సభ్యుడైన సర్.శంకరన్ నాయక్ తన పదవికి రాజీనామా చేయుటకు గల కారణం?**
ఎ. లక్నో ఒప్పందం బి. రౌలట్ చట్టం
సి. జలియన్ వాలాబాగ్ దురంతం
డి. వందేమాతర ఉద్యమం

**36. హంటర్ కమీషన్‌లో సభ్యుడైన భారతీయుడు ఎవరు?**
ఎ. సేఫ్ చమన్‌లాల్ బి. జగత్ నారయణ్
సి. సుల్తాన్ మహ్మద్ డి. పైవారందరూ

**37. 1940 జూలై 31న లండన్‌లోని 'పెంటిన్‌వెల్ల' జైలు లో ఉరితీయబడిన వారు ఎవరు?**
ఎ. ఉద్దం సింగ్
బి. నేతాజీ సుభాష్ చంద్రబోస్
సి. అబ్బాస్ త్యాబ్జీ
డి. రామ్‌మనోహర్ లోహియా

**38. టాల్‌స్టాయ్ క్షేత్రాన్ని నిర్మించడానికి మరియు నిర్వహించడానికి ఆర్థిక సహాయం చేసినవారు ఎవరు?**
ఎ. కల్లెన్ బాచ్ (జర్మనీ)
బి. రతన్ టాటా (ఇండియా)
సి. హైద్రాబాద్ నిజాం (ఇండియా)
డి. పైవారందరూ

**39. ఈ కింది వారిలో 1906లో నెటాల్‌లో జరిగిన 'జూలూ తిరుగుబాటు'ను అణచివేయడానికి ఆంగ్లసైన్యంలో చేరింది ఎవరు?**
ఎ. గాంధీ బి. సుల్లైవాన్
సి. హజ్రత్ మెహనీ డి. రాజేంద్ర కుమార్

**40. 1942 లో ఆగాఖాన్ భవన్‌లో బంధీగా ఉన్న సమయంలో గాంధీ రచించిన గ్రంథం ఏది?**
ఎ. సత్యాంత్ నా ప్రయోగాలు
బి. సత్యాగ్రహ ఇన్ సౌతాఫ్రికా
సి. యంగ్ జీవన్ డి. గైడ్ టు హెల్త్

**41. గాంధీ హత్య కేసులో 6వ నిందితుడిగా విచారణ ఎదుర్కొన్న వాడు ఎవరు?**
ఎ. నారయణ ఆప్టే బి. వి.డి. సావర్కర్
సి. నాధురాం గాడ్సే డి. కాశీ జయరాం

**42. భూరి విరాళంతో సబర్మతీ ఆశ్రమం అంతరించ కుండా కాపాడిన దానశీలి?**
ఎ. అంబాలాల్ బి. సరోజిని నాయుడు
సి. రాజ్‌కుమార్ శుక్లా డి. నరహరి పాటక్

**43. సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా గాంధీ పిలుపు మేరకు న్యాయవాద వృత్తిని వదిలినవారు ఎవరు?**
ఎ. ఉన్నవ లక్ష్మినారాయణ
బి. చిత్తరంజన్ దాస్
సి. టంగుటూరి ప్రకాశం
డి. పైవారందరూ

**44. సాయుధ తిరుగుబాటును ప్రబోధిస్తూ దాని ప్రచారానికై 'వందేమాతరం' పత్రికను ప్రారంభించింది ఎవరు?**
ఎ. లాలా హరదయాళ్ బి. మేడం కామా
సి. ఒబైదుల్లా డి. నారయణ గురు

**45. ఈ కిందివారిలో 'హిందూ-ముస్లిం ఐక్యతకు రాయ బారి' అనే బిరుదు ఎవరికి కలదు?**
ఎ. మహ్మద్ ఆలీ జిన్నా బి. ఎం.ఎ. అన్సారి
సి. గాంధీ డి. సర్ సయ్యద్ ఆహ్మద్‌ఖాన్

**46. ఈ కింది వారిలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నది ఎవరు?**
ఎ. మోతీలాల్ నెహ్రు బి. ఎం.జి. రనడే
సి. అరుణా అసఫ్ ఆలీ డి. దాదాబాయి నౌరోజి

**47. బెంగాల్ విభజన రోజును ఏ విధంగా పాటించారు?**
ఎ. బ్లాక్ డే బి. రక్షాబంధన్ డే
సి. యూనిటి డే డి. సాలిడారిటి డే

**48. ఆగ్రా ప్రావిన్స్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది?**
ఎ. 1834 బి.1911 సి.1832 డి.1837

**49. 1908లో న్యూస్ పేపర్స్ యాక్ట్‌ను తీసుకు వచ్చిన వైస్రాయ్ ఎవరు?**
ఎ. లార్డ్ హర్టింజ్ బి. లార్డ్ లౌన్స్ డౌన్
సి. లార్డ్ మింట్ డి. లార్డ్ కర్జన్

**50. బెంగాల్‌కు ప్రత్యేక లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించాలని నిర్ణయించిన చట్టం ఏది?**
ఎ. చార్టర్ చట్టం - 1853
బి. చార్టర్ చట్టం - 1813
సి. ఇండియన్ కౌన్సిల్ చట్టం - 1909
డి. పిట్స్ ఇండియా చట్టం - 1784

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1.ఎ | 2.బి | 3.సి | 4. డి | 5.ఎ |
| 6.బి | 7.బి | 8.డి | 9.డి | 10.ఎ |
| 11.సి | 12.డి | 13.ఎ | 14.బి | 15.ఎ |
| 16.సి | 17.ఎ | 18.డి | 19.ఎ | 20.బి |
| 21.సి | 22.డి | 23.ఎ | 24.బి | 25.సి |
| 26.ఎ | 27.బి | 28.ఎ | 29.బి | 30.ఎ |
| 31.డి | 32.ఎ | 33.డి | 34.బి | 35.సి |
| 36.డి | 37.ఎ | 38.డి | 39.ఎ | 40.డి |
| 41.బి | 42.ఎ | 43.డి | 44.బి | 45.ఎ |
| 46.సి | 47.బి | 48.ఎ | 49.సి | 50.ఎ |